
ఆకాశవాణి పద్యపుష్పకం

ఆకాశవాణి

# పద్యపుష్పకం

(2012 మార్చి 14, 21, 28 తేదీలలో ఉదయం గం. 7-15 ని.లకు ఆకాశవాణి విజయవాడ కేంద్రం నుండి డా॥ రావి రంగారావు సమన్వయకర్తగా నిర్వహించిన "పద్య పుష్పకం" కార్యక్రమంలో కవులు చదివిన కవితల సంకలనం)


గౌరవ సంపాదకులు :

**డా॥ రావి రంగారావు**

సంపాదకులు :

**శ్రీమతి వారణాసి సూర్యకుమారి**

సహ సంపాదకులు :

**శ్రీ మహమ్మద్ సిలార్**

ఉప సంపాదకులు :

**శ్రీమతి కోనేరు కల్పన**



## సాహితీ మిత్రులు

**రి.నెం. 203/201, స్థాపితం : 1981**

**20/151-1, మోనికా రెసిడెన్సీ**

**చిలకలపూడి, మచిలీపట్నం - 521 002.**

# ఆకాశవాణి పద్యపుష్పకం

*సంపాదకులు :*

**శ్రీమతి వారణాసి సూర్యకుమారి**

*ప్రచురణ :*

**సాహితీ మిత్రులు, మచిలీపట్నం**

*ప్రచురణ సంఖ్య : 83*

*ప్రథమ ముద్రణ :* **మే 2012**

*వెల :* ***రూ. 25/-***

*ప్రతులు : 500*

*డి.టి.పి. : ఎమ్. మురళీకృష్ణ*

*ప్రతులకు :*

**సాహితీ మిత్రులు,**
20/151-1, మోనికా రెసిడెన్సీ
చిలకలపూడి, మచిలీపట్నం - 521 002.
ఫోన్ : 9247581825

*ముద్రణ :*

**బందరు కళ్యాణి ప్రెస్**
రామానాయుడుపేట
మచిలీపట్నం - 521 001.
ఫోన్ : 08672 - 223404

# తెలుగు వెలుగు

తే.గీ. తెలుగు సంస్కృతి మనయిండ్ల తేలియాడి
తెలుగు భాషకు గుర్తింపు దేశమంత
కలిగినపుడు మన కనుల వెలుగు కనగ
తెలుగుతల్లికి మనసంత పులకరించు ॥

తెలుగుభాషాభివృద్ధికై అభిమానులు అనేక విధాల చేస్తున్న కృషి శ్లాఘనీయం. అట్టి మహత్తర భాషోద్యమంలో పాల్గొని ఉడతాభక్తిని తెలుగు భాషామతల్లిని సేవించే సదుద్దేశంతో మా 'సాహితీ మిత్రులు' అందరం పాటు పడుతున్నామని తెలియజేయటానికి ఈ చిన్నియత్నం.

'పద్యపుష్పకం' బయలుదేరిన తదుపరి లభించిన ప్రోత్సాహంతో మరో 'పద్య పుష్పకం' అందించే సాహసం చేశాము. ఇవి ఆకాశవాణిలో ప్రసారానికి నోచుకున్నవని సంతోషంగా తెలియజేసుకుంటున్నాను. అందుకే ఈ పద్యపుష్పకానికి 'ఆకాశవాణి పద్యపుష్పకం' అని పేరు పెట్టాము.

ఈ పొత్తం నిమిత్తం తీరికలేనివారు కూడా 'నేను సైతం' అంటూ కలం పట్టి కదంత్రొక్కి ఎంతో సహకరించారు. వారి తెలుగు భాషాభిమానానికి అభివాదాలు.

సాహితీ రథసారథియైన డా॥ రావి రంగారావు గారు 'సాహితీ మిత్రులు' వ్యవస్థాపక అధ్యక్షులకు ధన్యవాదాలు. వారి ప్రోత్సాహం లభించటం మా అదృష్టము.

"మా తెలుగుతల్లికి మల్లెపూదండ' అన్నట్లుగా మా యీ ' ఆకాశవాణి పద్య పుష్పకం' 'అంకితం' చేయాలనే సంకల్పంతో తెలుగువాణిని ఆకాశవాణిలో ప్రత్యేక బాణిలో వినిపిస్తూ వెలుగులు విరజిమ్ముతున్న శ్రీ ఆదిత్యప్రసాద్ గారిని అర్థించగా మంగళగిరివారు సహృదయంతో మమ్మల్ని ప్రోత్సహించే సదుద్దేశంతో అంగీకరించి నందులకు వారికి సర్వదా కృతజ్ఞులం.

విజయవాడ 'ఆకాశవాణి' స్టేషను డైరెక్టరుగా తెలుగు భాషాభివృద్ధిపై అత్యంత శ్రద్ధాసక్తులతో ఆయన చేస్తున్న కృషి అనన్య సామాన్యం.

మూర్తీభవించిన సంగీత సాహిత్య సమ్మేళనం శ్రీ మంగళగిరి ఆదిత్య ప్రసాద్ గారు. వారికి మరొక్కమారు కృతజ్ఞతాభినందనలు.

**వారణాసి సూర్యకుమారి**

# ఆదిత్య హృదయం

సంగీత ప్రయోగంబుల
రంగమ్మున రాణ కెక్కి రాజిల్లెదు ఓ
మంగళగిరి ఆదిత్యా!
సంగీతము జనహితమ్ము సలిపితివి గదా!

పేదలోనైన మణులున్న వెంటబడుచు
దాని వెలుపలకున్ తీసి ధరణి నింద
తరణి కాంతులు పంచగా తపము చేయు
నీవు, ఆకాశవాణి యోగీంద్రమూర్తి!

ఎక్కడో పొగ కనిపింప దిక్కు నెరిగి
వెలయు నిప్పులన్ జ్వాలగా వెలుగజేసి
క్రమ మంజుల దీపాలుగా నొనర్చి
జగతి చీకట్లు పోకార్చు చతురమతివి!

పాత కొత్తల మిశ్రమ భావ లతల
చక్కగా అల్లుకొనజేయు సరసు డీవు!
గగనవాణికి సుమధుర గళము నిచ్చి
భారతీప్రియ పుత్రుడ వైతి వీవు!

సౌమ్య జనకు డీవు సంస్కృతీప్రభ కెల్ల
మాతృభాష కీవు మంచి తల్లి!
లలిత కళల కెల్ల కలనాద కేంద్రమ్ము
నిండు తెలుగు ధనము నీ ఎడంద!

సరసహృదయులైన సాహితీమిత్రుల
నిండుమనసులోని మెండు ప్రేమ
బందరందు మీకు అందించుచున్నది
పద్యపుష్పకమ్ము పసిడి కాన్క.

- రావి రంగారావు

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1209**

* * *

**Read other books of Raavi Rangarao @**

**http://kinige.com/kbrowse.php?via=author&name=Raavi+Rangarao&id=359**